సాహితీస్రవంతి

గగన కుసుమాలు

—అందే మల్లిఖార్జునరావు

ప్రొద్దుటికి పదిగంటలవుతూవుంది. సూర్య కిరణాలు వేడెక్కి వాడిగాగుచ్చుకుంటున్నాయి. ఖాళీ యిడ్లీబేసిన డంకను పెట్టుకొని పదివడిగా అడుగులు వేస్తున్నాడు రంగడు. రోడ్డు మీద జనసంచారం అంతగా లేదు. అతని దృష్టంతా కోనరే. వ్. స్టోర్సువైపేవుంది

త్వరగా అమ్ముకొని వచ్చేస్తుడు కోవలెనిస్టోర్సులో నియ్యం తీసుకొనిరా అని చెప్పింది, తల్లి అన్నపూర్ణమ్మ. ఇముడు కొంటలో ఎక్కడా నియ్యం దొరకడంలేదు. ఒకవేళ దొరికినా బోలెడు రేటు! ...ఆ కోవలేటివ్ స్టోర్సు దగ్గరకు పోతే ఓ పట్నాన తెమిరి బయట పడడం కష్టం. కొలైటి చాంతాడులాంటి క్యూ...అతనేపూ నిలబడినా ఒక్కొక్కరోజు నియ్యం దొరకడం కష్టమే - మధ్యలోనే అయిపోతూ వుంటాయి.

ఈ పూట తాను నియ్యం తీసుకెళ్ళి ఇవ్వాలి - అమ్మవండాలి, అందుకే రంగడు వేగంగా నడుస్తున్నాడు.

హెమ్కూలు దగ్గరకొచ్చాడు. పిల్లలు - అక్కడ యిడ్లీ, ఉప్మా అమ్ముకునే కృష్ణ బుట్టూ, కూల్‌డ్రింక్సువాండీచుట్టూ గుమిగూడి-చూస్తున్నారు, కొంటున్నారు, తింటున్నారు. పెద్ద కోలాహలం. ప్రతి శుక్రవారమూ హడావిడిగానే వున్నాడు. ప్రతివాడి ముఖంలోనూ ఉత్సాహమే! లోపలికి వెళ్ళేవాళ్ళు. బయటికొచ్చేవాళ్ళు. ఒక్కసారిగా నోటో కుక్కుకుంటూ వరుగులు తీసేవాళ్ళూ-అంతా చూస్తూన్న రంగడి పెదవులమీద చిన్న దరహాసం మెరిసి అదృశ్యమయింది.

మూడు గంటలు వినిపిస్తాయో లేదో - పిల్లలంతా హడావుడిగా వరుగులు తీశారు. లోపలికి. క్షణాలలో నిశ్శబ్దం ఆవరించుకు పోయింది. రంగడి కాళ్ళు ముందుకు పోగడం లేదు. మనసు చీరలయింది ఆ మూడుగంటలు అతని హృదయాన్ని కల్లోల పరిచాయి కొన్ని క్షణాలు ఆగి బయట్పు నిస్సహాయంగా చీర పలగా ముందుకు కదిలాడు.

ఒకప్పుడు దర్జు పారము వరకు ఆ హైస్కూలు లోనే చదువుకున్నాడు రంగడు. ఆ మూడుగంటలు పిలుపునే తోటివిద్యార్థులతో వరుగులు దీసినవాడే కానీ, పరిస్థితుల ప్రభావంవల్ల ఆ జీవితం అక్కడితో తనకు మూసపై పోయింది. వంసార భారంనెత్తిన పడింది. కోరికలకువంకెపెట్టాయి. ఉదయమే లేచి ఇడ్లీ బేసిన నెత్తిన పెట్టుకొని హుషారుగా ఉరంతా తిరిగి పదిగంటలకుముందే అమ్ముకొని పోవడం, మధ్యాహ్నం వుమ్మపుడు, పడలు, జంతికలు తల్లి ఏమి తయారుచేస్తే అవి బుట్టలో పేసుకొని అమ్ముకురావడం అతని కార్యక్రమం మయి పోయింది. ఏకారణాలవల్ల నైనా తాను పెళ్ళికపోతే ఆరోజు యిలుగడపడమే కష్టం మందినూనె. పెనగపిండి ధరలు విపరీతంగా పెరిగిపోవటం తలన కిట్టుబాటుకాక ఈ మధ్య మధ్యాహ్నం ఏమీ తయారుచేయడం లేదను కొంది—

ఆ రోజులలో తాను ఎన్నికలలకన్నాడో!..

హెమ్కూలలో చేరిన కొత్తలో తల్లికి బట్టుకేసి లేవలేని స్థితిలో వుండే యెంతో బాధపడవంది వచ్చింది. డాక్టరు చీటీరాసి యిచ్చి వెళ్ళిపోతూ వుండేవాడు దర్జాగా. తండ్రి దబ్బులక గుండెడా పినుక్కుంటూ దీనంగా భార్యముఖంవైపు చూసేవాడు, అన్నపూర్ణమ్మ కళ్ళలో నీళ్ళు తిరిగడం, కణతల మీదుగా క్రిందికి జారి తలగడ దిండులో యింకిపోవడం అంతా క్షణాలమీద జరిగిపోయేది.

ఆయనెప్పుడూ ఏవో రాస్తూనే వుంటాడు. ఆ మందులకు తగుకుండా దస్తుందా!... దబ్బులు దండుగగానీ... తేకుంది... ఎందుకు అనవుసరం! అదే తగిపోతుంది." అనేది అన్నపూర్ణమ్మ. తండ్రి నిస్సహాయంగాచూస్తూ వెళ్ళిపోయేవాడు.

రంగడి లేత మనసుకు ఆనందమనల్ల ఆంతర్యం అంతగా బోధంచేసేదాకు గానీ, తాను డాక్టరయవుంటే అమ్మయింత బాధ పడాల్సిన పని వుండేదికాదుగదా! ఏమయినా తాను డాక్టరైతీరాలి! అనుకునేవాడు. జబ్బుతో బాధపడుతున్న వాళ్ళను చూడగానే దర్జా అతని మనసులో ఆ కోరిక మేడులు కూనేవుండేది. అతని పటుదలను. శ్రద్ధను యిమడింపజేయా వుండేవి.

శ్రద్ధగా బడికిపోయేవాడు. వటుదలగా చదువుతూ వుండేవాడు. పరీక్షలలో మంచి మార్కులు వస్తూవుండేవి. మాష్టరంతా వాత్సల్యంతో చూస్తుండేవాళ్ళు-కొందరతన్ని మాటి జాలిపడేవాళ్ళు. ఎందుకలా జాలిపడేవో? అన్నదితనికి అహగాహన కానేలేదు.

తర్జుపారం చదువుతూ వుండగానే తండ్రికి జబ్బుచేసింది. వారంరోజులు చాలా దారుణమైన కన్నుమూశాడు. తల్లి కన్నీరు మున్నీరుగా ఏడ్చింది. తనకూ దుఃఖం ఆగలేదు. బంధువులంతా వచ్చారు. ఓదార్చారు. ఎవరిదారినవాడు వెళ్ళిపోయారు.

చదువాత రంగడు బడికి వెళ్ళాడు. మాష్టర్లందరూ పానుభూతిని ప్రకటించారు. అతనికి దుఃఖం ఆగలేదు, "ఏడవకురా .. వెధవ...యింకా పట్టుదలగా చదివి అభివృద్ధికి రావాలిగానీ ఏడిస్తే ఏం లాభంరా, నిజం తెలియాలేదేమయినాపుడే వచ్చినన్నడుగు నేను చెప్పాను.....బాధపడకురా...పీ ... అ తా భగవంతుని లీల. ఎవరి తెలారాని పెట్టిపుంటో అలా జరిగి పోయాపుంటుంది.' మాష్టర్లంతా ఒకొకరీతిగా ఓదార్చారు. పాటి విద్యార్థులంతా జాలిగా అతనివైపు చూసూపుడి పోయాడు కొందరు పానుభూతిని ప్రకటించారు.

తర్జుపారం పరీక్షలయి పోయాయి. రంగడు పరిక్షపాసయ్యాడు. రిజల్టు చూచి ఈ విషయం ముందుగా తరికి చెప్పాలని స్నేహితుల్ని వెంటబెట్టుకొని యింతో హుషారుగా పరుగెత్తుకుంటూ వచ్చాడు రంగడు. అన్నపూర్ణమ్మా యిల్లు ఊడుస్తూవుంది. 'అమ్మా! అమ్మా! రిజల్టు కట్టారమ్మా!' అన్నాడు.

'నువ్వు న్యాయమ్యాలా' అ తరి పెదవుల మీద దరహాసం లాస్యం చేస్తూవుంది.

"ఓ..." అన్నాడు రంగడు కొంచెం సిగ్గు పడుతూ.

"సరే...యిం.కేం" తన పనితో నిమగ్నమైంది అన్నపూర్ణమ్మ. ఆమె మనసులో ఆనంద రేఖలు తళ తళ లాడు అస్పష్టమవుతున్నాయి. కన్ను కొడుకు పరీక్ష పాసయితే ఏ తల్లి వంతోషింద కుండా వుంటుంది? రంగడి తల్లి మాత్రం హృదయ పూర్వకంగా సంతోషించలేక పోయింది. కొడుకు పరీక్ష తప్పితే ఎలావుండేదో...ప్యాసయిన వార్త విన్నదగ్గరనుండి ఆమె మనసులో ఆనందంతో పాటు ఆవేదన పోటీ పడుతూనే వుంది. ఒక ప్రక్క కొడుకు తెలివితేటలకు సంతోష - మరొక ప్రక్క ఆ తెలివి తేటలు వికసించి పరిస్థితులోనపడే అవకాశాలు కనుపించడనందుకు ఆవేదన.

ఒకప్పుడు కొడుకు భవిష్యత్తును గురించి తానూ కలలు గన్నది.కొద్ది చదువుతో చిన్న ఉద్యోగం సంపాదించుకొని,దారీదారాలనితో నానా యిబ్బందులు పడుతున్న తర్జ పరిస్థితులను - వాడకట్టు వాళ్ళ ఏల్లలు పెద్ద పెద్ద చదువులు చదువుకొని వదల కొండలు జీతాలు సంపాదించుకుంటూ విలాస, విహారాలతో జీవితాలు గడుపుతూ డబ్బులు దారాడం లేదని ఉత్తరాలు రాస్తూ వుండడం గమనిస్తూనే వున్నది. అయినా వాళ్ళు తండ్రి గుర్తు మొలలయిన సామాన్య అవసరాలకు ఇబ్బంది పడవలసిన అవసరం వుండదనే విశ్వాసం ఆ మె కు బాగా తెలుసు. కనుక అంత పరకూ కొడుకును నుదిదివిండలేక పోయినా ఏదో కాస్తమంచి ఉద్యోగం— తండ్రి గుర్తు లోటులేకుండా జరిగిపోయేదను వంటిది వచ్చే వరకైనా బతిండంలాని కలలు గంటూ వుండేది. తాను. కానీ. పరిస్థితులు ఆ కలల్ని కల్లలు చేసివేశాయి. ఊహించని పరిణామాలు - జీవితాన్నే అంధకారం చేసివేశాయి.

రోజులు గడిచేకొలది అన్నపూర్ణమ్మ క్రమక్రమంగా తేరుకుంటున్నది. మనసు రాయిచేసుకొనికన్నకొడుకుమీదనేఆశలుపెంపు కున్నది. కొడుకు భవిష్యత్తును గురించి తాను కన్నకలలు నిజం చేసుకోవాలని. గొంగు వంగా జీవనం సాగించాలని ఆలోచిస్తూవుంది. కానీ, తన ఆశయం నెరవేర్చుకోడానికి అనువైన మార్గాలు కనిపించడం లేదు.

ఆదాయం లేదు. ఆస్తంటే నాదుకు లేదు సంపాదం ఎలా గడుస్తుంది? కొడుకును చదివించాలనే పట్టుదలయితే వుంది గానీ, సంపాదన లేనిదే చదువెలా సాగుతుంది అనే భయం అన్నపూర్ణమ్మను కృంగదీస్తూ వుంది.

స్కూలు తెరిచారు. రంగడు మామూలుగా స్కూలుకు వెళ్ళి వస్తున్నాడు పీజులకు పుస్తకాలకు డబ్బు కావలసి వుంటుంది అన్నపూర్ణమ్మకు తెలుసు గనుక ఎక్కడయినా అప్పు దొరుకుతుందేమోనని ప్రయత్నంచేస్తూ వుంది. అప్పు దొరకలేదు. కానీ. ఒక రిద్దరు పెద్దమనుషులు "చదివించడమంటే మాటలనుకుంటున్నావా? ... యెంత ఖర్చవుతుంది. చదువుమన్నవాళ్ళందరికీ ఉద్యోగాలు దొరికి దస్తున్నాయా? ముందు కనవసరంగా లేనిపోని బారు. వాణ్ణి బడి మాన్పించిపెడ్డయినా పనిలో పెట్టాలంటే ఎవో పని రూపాయల డబ్బులు తెచ్చుకుంటాడు, వాడు బ్రతగలుడాడు ..పీహా హాయిగా వుంటుంది" అని సంహా యిచ్చారు. అన్నపూర్ణమ్మ మనసు వికలమయిపోయింది. ఆ రోజంతా కుళ్ళి కుళ్ళి ఏడ్చింది.

రంగడు రాత్రిపూట అన్నం తింటూ "అమ్మా!...పుస్తకాలకు పీజులు ఓ ముప్పై రూపాయి లవుతుందే" అన్నాడు మాటల సందర్భంలో.

"ముప్పై రూపాయలా?" అన్నపూర్ణమ్మ గుండెలు దదరడలాడాయి.

"యెల్లండి డబ్బు కట్టేస్తే పుస్తకాలనీ మాష్టర్లు తెప్పించాయిగారట."

"మన దగర డబ్బెక్కడిది!"

"లేకపోతే మరెలా?"

అన్నపూర్ణమ్మ జవాబివ్వలేక పోయింది. "సర్లే తిను" అన్నది. ఆ సంభాషణను త్రుంచేస్తూ.

ఆ రాత్రి అన్నపూర్ణమ్మకు నిద్రపట్టలేదు. ఒకటే ఆలోచనలు. సంసారం గడిచే దారే కనబడడంలేదు. చదువెలా సాగుతుంది!... చదువులేకపోతే భవిష్యత్తులో వాడెలా గౌరవంగా జీవించగలుగుతాడు! ఎన్నో కలలుగని ఎవరికీ వాడి బ్రతుకిలా అధ్వాన్నం చేయడమేనా? నస్సం చేయమంటాయి ...మీదారిని మీదు వెళ్ళిపోయాడు, నేను వా బిడ్డనిక్కులేక వాళ్ళపెడోయాం. కనేసం వాణ్ణి చదివించడానికైనా ఒకమార్గం చూపించండి" అని పని పోయిన భర్తను అర్థనయనాలతో పదేపదే ప్రార్థించింది.

ఉదయం పని గంటలకు హడావుడిగా బడికివెళ్తూ 'అమ్మా!... రేపు డబ్బుకట్టాలి మరి' అన్నాడు రంగడు. అన్నపూర్ణమ్మ జాలిగా అతనివైపు చూస్తూ ఊపుకున్నది, రంగడు వెళ్ళిపోయాడు.

అన్నపూర్ణమ్మకు అస్తంతిన బుద్ధికాలేదు పడుకొని ఏవో ఆలోచనలు చేస్తూవుంది. "ఒక ముద్ద అన్నంపెట్టుడమ్మా!" అని వాకిట నిలబడి కేక వేశాడొక కుర్రవాడు. ఆ కుర్రాడు సరిగా రంగడంతే వున్నాడు. జాలిపేసింది, లేచి వాడికో పదెకన్నం పెట్టింది, కుర్రాడు పక్కంటికి వెళ్ళిపోయాడు.

పోషించేశాక్తుంటే అక్కు రాడిలా అడుక్కు తినడానికి తెందు కొస్తాడు...పాపం ఎవరూ లేరేమో ... తిండిగట్ట యి చ్చి పనివిందే వాళ్ళుంటే ఆ కుర్రాడు మాత్రం చదువుతో వారిలా అటూ యిటూ తిరుగుతూ పదే పదే తల్లి ముఖంవైపు చూస్తూవుంటేవాడు, రంగడు అలా చూసినప్పుడు తన్ను తల్లి గుండెలు కలుక్కు మనేవి.

అంతవరకూ వున్న పరిస్థితులు మారిపోయాయి.కొద్దిరోజులలో నే పస్తులుండాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. అన్నపూర్ణమ్మ ఎలాగయినా తిండికి గుడ్డకు సరిపోయేలా సంపాదించుకోవాలని మ్యూచ్‌కొరకు ఎతో ఆలోచించింది. చివరికి యిసుగు పొసుగు అడవాళ్ళు సలహామీద చిన్న పెట్టుబడితో యిడ్లీదుగరే చిన్న కాఫీహోటలు ప్రారంభించింది. కానీ, అడుపలు సరుకుకున్నంత ప్రయోజనంకనిపించలేదు. వాడకట్టున కప్పులు పెరిగిపోతున్నాయి ఒక్కొక్కప్పుడు వండిన సరుకులు మిగిలిపోతూ వుండడంవలన అన్నపూర్ణమ్మకు చికాకు కలుగుతూ వుండేది.

సరుకులు మిగిలిపోయినరోజు మామూలుగా యింటికి వండిన సరుకంతా అలాగే వుందిరా రంగా అనేది.

"మరేంచేద్దాం?" అనేవాడు రంగడు.

యీ పూట అన్నం మానేసి అని తిని వుంటామా! అనేది. రంగడు తలూపి ఊరుకునేవాడు. ఆ రోజు అన్నానికి బదులు హోటలో మిగిలిన సరుకులు తిని ఊరుకోవడమే జరిగేది కాన, ఒకరోజు సంధ్యవేళ మరొక రూపం దాల్చింది. ఆ రోజు రంగడు;

"నేను పటుకెళ్ళి అమ్ముకురానా అమ్మా!" అన్నాడు అమాయకంగా; అన్నపూర్ణమ్మ సందిగ్ధంలోనే "వెళ్ళాలా" అన్నది బాధగా.

అదా... తీసుకెళ్తున్నా" అంటూనే యిడ్లీ పళ్ళెం నెత్తిన పెట్టుకొని బయటకు దేరాడు రంగడు, అన్నపూర్ణమ్మ కళ్ళలో నీళ్ళు గిర్రున తిరిగాయి.

రెండుమూడు గంటలలో అమ్ముకొని తిరిగి వచ్చేశాడు రంగడు అన్నపూర్ణమ్మ మనసు కొంత సంతృప్తిపడింది.

"అమ్మా! ... యివ్వాళికి వెళ్ళాసుగానీ రేపటినుంచి దస్తివా వెళ్ళనే" అన్నాడు డబ్బుల తల్లి చేతికిస్తూ.

'ఎందుకవురా...ఏం జరిగింది?" అడిగింది అన్నపూర్ణమ్మ.

'నిగ్గేమ్తుందమ్మా" అన్నాడు అమాయకంగా.

"తప్పేముంది బాబూ...యేదో పనిచేసుకోకపోతే ఎలాగురా"

"ఏమో నాకు తెలీదు."

(సశేషం)

—రెడ్డిబోయిన

మాతృత్వ పునరుజ్జీవనం

సంతానం కలుగకపోతే వివాహితులకు ఎంతో దిగులు వుంటుందని వేరే చెప్పక్కరలేదు పిలలే పుట్టుంపపు సంపద అని ఆర్యోక్తి. సంతతిలేని దంపతులు అంతఅందమే ఏమీ కాదు. జన వివరణ లెక్కల ప్రకారం వివాహితులలో 10 శాతం మందికి సంతానం కలగడంలేదు. దాదాపు వైద్యశాలలు యీ వంధ్యాత్వ సమస్యను కొంతవరకు విజయవంతంగానే పరిష్కరిస్తున్నాయి. కాని ఇటీవలి వరకూ అందుకోసం ఒక ప్రత్యేక వైద్య కేంద్రమదుబాటులేదు అటువంటి కేంద్రం ఒకటి 19.8 లో ప్రముఖ వెడ్యుడా బ్రిటోనియా చొరవతో, జార్జిటన్ రివిట్స్ రాజధాని నగరమైన బ్రిస్బిలోనెలకొల్పబడింది.

ఆ సస్థలో భవిష్యత్ మాతృమూర్తుల కోసం ప్రత్యేకింపబడిన వార్డులను ఒక్కసారి సందర్శిస్తే వారెంత ఆనందంగా వుండేదీ తెలుస్తుంది. అందులో ఆశ్చర్య ఏమీలేదు. ఎందుకంటే. ఇ తవరకూ బాధ తమకు సంతానం కలుగదని నిరాశచెంది వున్నారు. కాని ఈ సంస్థలో కొన్ని నెలలపాటు చికిత్స పొందిన తరువాత గర్భిణులు వైద్య పరిశీలన క్రింద వారా వార్డులలో వున్నారు, ప్రసవ సమయం వచ్చేవరకూ వారికి కావలసిన వైద్య సహాయం కోసమూ, పరిశీలనల కోసమూ వారా వార్డులలో వుండబడతారు.

వీరిలో. పది, పదిహేడు ఏళ్ళక్రితం వివాహాలై ఇ.తవరకు సంతానం కలుగకుండా వున్నవారుకూడా వున్నారు, అటువంటి సందర్భాలలో ప్రకృతిని మార్చడానికి మనంచేసే ప్రయత్నాలు సవలంకావని అనిపిస్తుంది, కాని ఆ సంస్థ డైరెక్టర్ ది. తిస్క్‌విల్లీ అభిప్రాయంవేరు.

"వంధ్యత్వానికి చాలా వరకు ప్రకృతి కారణమౌతుంది. సాధారణంగా అందుకు కొన్ని స్పష్టమైన కారణాలుంటాయి. పైకి కనబడని అస్వస్థతగాని శరీరంలో కొన్ని ధాతువులు లోపించడంగాని అయివుండవచ్చు. ప్రతి కేసులోనూ అందుకు కారణమేమిటో తెలుసుకోడం తేలిక అయిన పనికాదు. ఒక్కొక్కప్పుడు మా సంస్థలో పని దిపార్టుమెంటు లకుకూడా పని తగులుతుంది. ఒక జీవకణంలోనున్న వివిధ పదార్థాలను గురించి పూర్తి పరిశీలన జరుపవలసి వుంటుంది. మామూలు వైద్యశాలకు ఆ పరీక్షలన్నీ చేయడానికి అవకాశాలుండవు. ఈ విషయమై విజ్ఞానశాస్త్రాని కింతవరకు తెలిసిన పరిశీలనలన్నిటినీ మా సంస్థలో జరుపవచ్చు. అందుమూలంగా. మేము వంధ్యత్వ కారణాలను సరిగ్గా నిర్ణయించగలుగుతున్నాము. ఆ పని జరిగితే సగం పని జరిగినట్టే. ఎందుకేతనంటే స్త్రీకి యెందుకు సంతానం కలగడంలేదో తెలుసుకుంటే చాలా సందర్భాలలో మేము వారికి సహాయం చేయగల్గుతున్నాము,

"అందుకోసంకూడా మా సంస్థలో కావలసిన సమస్యాయాన్ని ఉన్నాయి. హార్మోనులనుంచేసిన మందులు, విటమిన్లు వారికివ్వబడతాయి. అవసరమైతే శస్త్రచికిత్సలుకూడా జరుగుతాయి. ఇవేగాక. ప్రక్కనే వున్న తృప్తిస్థాన్ బ్రాన్చాలో పా.నాలు, గుర్జానీ ఇంద్రియ మన్నుతో విద్యుత్ మొదలైన ప్రకృతి వైద్యాలూ, శరీర వ్యాయామాలు కూడా చేయించబడుతాయి ఇవన్నీకూడ ఇ.దరశాలాలా వరిచేసి, పిల్లలులేని తల్లులకు కొత్త ఆసుద్వార్ని చేకూరుస్తున్నాయి అన్నారాయన.

పురుషులకు కూడా చికిత్స

ఈ సంస్థలో స్త్రీలకేగాక పురుషులకుకూడ చికిత్స చేయబడుతుంది. ఈ చికిత్సకోసం వచ్చే పురుషుల సంఖ్య కూడ నానాటికి ఎక్కువ అవుతోంది. ఈ సందర్భంలో అన్నిదో లాజికల్ లేబరేటరీ ప్రధానాధికారి టి. బెగియా స్కీల్లి ఇలా అన్నారు.

సంతానం కలుగకపోతే సాధారణంగా స్త్రీనను నిందిస్తారు. కాని అది పొరపాటు. వాస్తవానికి పురుషునిలోవుండే లోపంవలకూడా సంతతి కలుగక పోవచ్చు. ఈ విషయమై మా సంస్థకు సలహా నిమిత్తం వచ్చే స్త్రీలతో పాటువారిభర్తల సుకూడామేమువరీక్షిస్తున్నాం. కాని, పురుషునిలో వంధ్యత్వ కారణాలను తొలగించడం చాలా కష్టం. అయినప్పటికీ మా సంస్థకు వచ్చిన కేసులలో సుమారు 60 మందికి ఆ లోపాన్ని పోగొట్టగల్గుతున్నాం. పురుషుల విషయంలో హార్మోనులతో చేసిన మందులు చాలాబాగా పనిచేస్తాయి.

కొన్ని సందర్భాలలో యీ వైద్యం పని చేయని మాట నిజమే. వంశపారంపర్యమైన లోపాలుగాని, శరీరంలో జననేంద్రియ సంబంధమైన మార్పులుగాని వంధ్యత్వానికి కారణమైతే హార్మోనుల వైద్యం పనిచేయదు. మా సంస్థలోని జీవోత్పత్తి పరిశోధక సంస్థ ఈ రహస్యాన్ని తెలుసుకోటానికి కృషి చేస్తోంది. గర్భధారణ, శరీరంపెరుగుదల ఎలాజరుగుతాయో తెల్సుకోడానికి పరిశోధనలుజరుగుతాయి. శరీర లక్షణాలనునిర్ణయించే జీవకణాంతరరహస్యం ఏమిటో తెలుసుకోడానికి మా శాస్త్రజ్ఞులు తీవ్ర కృషి చేస్తున్నారు. ఈ పారంపర్య ప్రభావాన్ని గురించి తెలుసుకుంటే సయంకావి వంధ్యత్వ కేసులంటూ వుండవు.

ఈ సంస్థ వైద్యానికి సంబంధించిన సమస్యలనేగాక, సాంఘిక, మానసిక సమస్యలను కూడా పరిష్కరిస్తోంది. బ్రహ్మచర్యం, ఆలస్యంగా జరిగే వివాహాలు మొదలైనవాటికి సంబంధించిన సమస్యలను పరిష్కరించుతోంది, ఈ విషయాన్ని వివరిస్తూ, ఆ సంస్థలోని సాంఘిక శాస్త్రజ్ఞురైన ది. బ్రాట్టి ఇలా అన్నారు:

మేము మొట్టమొదట సంతతిలేని దంపతులకు సహాయపడ నారంభించాము, కాని, కాంగడపిన కొద్దీ సంతానాన్ని పొందలేని వుంది, పిల్లలు అక్కరలేదనేవారు కూడా మావద్దకు రాసాగారు. అందుచేత ఇప్పుడు మేము వంధ్యత్వాన్ని నిర్మూలించేసమస్యతో పాటు, గర్భనిరోధం చేసుకోడం. బ్రహ్మచర్యం అవలంబించడం. ఆలస్యంగా పెళ్ళిళ్ళు చేసుకోడం మొదలైన సాంఘిక సమస్యలపై కూడ పరిశీలనలు జరుపుతున్నాము. ఈ అసహజమైన పద్ధతులనవలంబించే వారిని బలవంతంగా మార్చలేము. పిల్లలు అక్కరలేదనే వారికి దాని వల్ల వ్యక్తిగతంగా కలిగే హానిని గురించి వివరించడం మన కర్తవ్యం.

సీరియల్ 'విషవలయం'

శ్రీబోసుబాబు

నరుయాంలోఎవరో రవికకుట్టమనిన వే పావలా డబ్బురోసం ఆశపడిగుడ్డివెంకుడులో మిషన్ ఎక్కి కుట్టకోరాంటే పొరపాటున నూనెపేరిలో పిరింది....రక్తం రావడం సహజమేగా. అందుచే నేను బాధపడలేదు, పేరికి కట్టు కడితే, మందువేస్తే మళ్ళీ డబ్బులు ఎక్కడనుంచి తీసుకురాగలనని...రెండు రోజులు అస్వాకిలితో. రెండు రోజులు పూర్తి వస్త్రులతో వున్నుంచుకున్నా. రవిక కుట్టమని ఎవరో వచ్చే సరికి. అప్పటివరకు ఏ ధ్యానలేనివారికి. సాసిస్తి ఆకలి ఎక్కడినుంచోవచ్చింది. రాలేని నవ్వును తెచ్చుకొన్నాను. అపావలా డబ్బులు: కొనుగోగిదుని యియ్యంకోసం,గంజితో బల్లిపాయ నంజుకునే సమయం అనన్నం కాలోతున్నది కదా అనే నిరికమాలిన ఆశ, ఆరోదనలేకత్తి బలం చాలకపోయినా లేచి, తూ దా తూ, అ పావలా డబ్బుకోసం తాపత్రయపడి, తొందర పడ్డాను... అందుకే నాకిగా స్తి జరిగింది... రామనా! హృదయ పూర్వకంగా అడుగుకున్నాను, ఆకరి శాశ్వతంగా వచ్చిపోయే సుందు ఎక్కడ వుందో చెప్పనా"...

నా చేతిలో ఉత్తరం పగం తడచిపోయింది. అవతల పారవేదామనుకున్నాను. కాని వణకుతున్న నా చేతులు అవని చేయడానికి పొహ సిందలేకపోయాయి. ప్రయత్న పూర్వకంగా రెప్పలను తెరుస్తూ, తిరిగి తడవడం మొదలెట్టాను...

"దేన్నిచూచినా భయమే. ఇదీ నా ప్రస్తుత పరిస్థితి. చివరకు నన్ను నేనేఅర్థంలోచూచుకోలేను. నేనొక వసికిమాలిన వస్తువుగా తోస్తుంది. నామీద నాకే అసహ్యంవేస్తున్నది. ఏమీ ఉంటాను కారణం: ఒకేరాది, ఒకేచోట, తడికం గోడలు. ఎండిన ఆకులు, కర్రల కిటికి చువ్వలు, చిటిన దీపపుబుద్ధి, ఎప్పుడు పోరగిలపడివుండే ఎండలు, ఏడతలు, కర్ర దండెం. దానిపై నాలుగు పేలికలు. అప్పిన దిక్కాని నల్లని బూజు, పగలు, రాత్రి, నేడా, అప్పటిలోను నాలోని అవేదనే కనిపిస్తోంది. నన్నెవరూ పలకరించరు. అందుకే నేను ఎల్లప్పుడు అలుకు, మగు లేని మా పూరి పాముపై పవ్వళిస్తాను.

"నా ఎండిన పెదవులకు. అయ్యకుపోయిన నాలుకకు దప్పిక తెలియదు, ఆకలి దప్పినా ఆయాసంతో లేవలేక నాలుకతో ఆ పెదవుల్ని తడిచేసుకుటాను. కన్ను తెరవడముంటే నాకు చికాకు. ఎప్పుడు ఆపి మూతబడే వుంటాయి. ఇంతకు పూర్వమైతే, పన్నొక్కసారిచూడాలని ఇక్కడకు రమ్మని ఉత్తర రాసేవాణ్ని, కాళ్ళు డలరాయను, ఇకముందుకూడా రాయను. పరిస్థితి ఇ.కా విషమించిపోతే ఏం చేస్తానో చెప్పలేను. అయినా ఈ బొమికల బొమ్మను నీవేమి చూడగలవు లే రామనా! జీవితిలో గూడు. గూడులో పాలిగూడు, అందులో శాశ్వతంగా చిక్కుకుపోయిన క్రిమిని నేను.కాదా రామనా?

'నాకు ఇప్పుడు గబోరు చిరునవ్వువస్తోంది ఎందుకనా? నీకు ఉత్తరం రాస్తున్నాను కదూ అందుకేమో! ఇక నేనెప్పుడు కన్నీళ్ళు పెట్టుకోను రామనా, నిజ . ఈ మాట ముమ్మాటికి నిజ....ఇక నా జీవితంలో ఎన్నడూ. ఆ అవకాశంరాదు. నేను ఎవరికోసమైనా కన్నీళ్ళు పెట్టుకునే క్షణందాటిపోయింది. ఇక చిరునవ్వులోనే. నా తుది క్షణాలుకూడా గడచిపోతాయి.

ఏం రామనా? నా మాటలు అర్థం కావడంలేదా? నేను ఎవరిమీదనైతే ఆధారపడి వున్నానో ఆ ఆధారం శాశ్వతంగా దూరమై పోయింది...

నేడా ఆవేదనతో పుట్టున్నవుటికీ, తల స్నానంచేసి అద్దాన్ని చేతుల్లోకి తీసుకు పే 'ఇదే నీ జీవితం' అని నా నుదుట కనిపించింది. అందంగా. గుండ్రంగా తిలకాన్ని తీర్చి దిద్దుకునే అర్హత ఇక నాకులేదు రామనా!... రకూ, రమా.... నేనిపారి పెద్దగా కేరుచేయలేదు. కాని రమనుకాదు ఏదో నా హృదయాన్నే కాటువేసింది, ఇక అతత్తదానికి విలువలేదు, దాన్ని చించివేశాను. ఆముక్కలన్నీ చివ్వున గాలిగాలికి. రివ్వున లేచిపోయాయి. ఒకటి రెండు, మందుమీద. నేలమీద పడినాయి.

నేను ఎన్ని బుద్ధి మాలిన పనులు చేసినా, ఆవాస్తవం నాకు తెలిసిన ఈ క్షణం వరకు నా హృదయంలో లోలోతున నేను అనుభవించలేని. నాకు తెలియని ఏదో ఆనందం గుప్తంగా వుండేది. నిజానికి నేనే ఒంటిగాడిని... "నా" అనేవాళ్ళు నాకు మాత్రం వున్నారా? ఒకప్పుడు నేనుకూడా దిక్కుతోచక ఈ నమాజం ముందు సర్వార్థకంగా నిలబడినవాడినే అయితే. అవసరం తీరిన తర్వాత 'ఛీపో' అనేవాళ్ళ మధ్యలో, వారే నా బంధువులూ. నేనే వారి బంధువులిగా భావించి జీవితాన్ని గడుపుతున్నాను. ఎక్కడో భూరంగా వున్నప్పటికీ. నా మనసును, మంచి తనాన్ని కాంక్షించే ఓ వ్యక్తి సంతోషంగా వుంటున్నదని ఇంతవరకు ఓ విధమైన ఆనందానుభూతి వుండేది. ఇక అదికూడా మసిపోయింది. ఎంతో గుండె ధైర్యంగల నాకే ఏమిచేయడానికి ఆలోచన తట్టడంలేదు. రమను తీసుకువచ్చి?.....నాన్నెన్న... అని నా జన్మలో చేయలేను... రమను రమనుగానే వుందాని...ఇదే నా నిర్ణయం... తప్పుగాని ఒప్పుగాని. నేను మాత్రం రమను ఇక కన్నెత్తి కూడా చూడలేను. ఆ అర్హత నాకు లేదు. ఈ విషయం నాకు తెలుసు. చివరికి నా పరిసరాలలో నే నా, సులేఖ. శ్యామల. వసంతం తప్ప రమనుక వుంటే ఆమె కలుషితమై పోతుందని నా నమ్మకం... ఇ.నే...

వెంటనే లేచాను. డ్రస్ చేసుకుని వర వర వెళ్ళిపోయాను... ఎక్కడికో మరి !!

పబ్లిక్ టెలిఫోనులో నా మాటలు:

'హలో'

'హలో!'

'ఎవరు మాట్లాడుతోంది...?'

'నే నే. సులేఖను'

'గుడ్ మార్నింగ్ లేఖా...'

'ఓ వినోద్. నీవా: ఎక్కడనుంచి మాట్లాడుతున్నావు....'

'ఇక్కడనుంచే గాని. అర్జంటుపని వుంది వెంటనే బయలుదేరి 'బుహారీ'కి వచ్చేయి.

'ఏమిట తత్అర్జంటు?'

'చెబుతాను గా ముందు వున్నవళంగా రావాలి.'

"సరే బయలుదేరుతున్నాను."

"థాంక్ యు.'

పార్కుగేటులో సరేశ కారు జూహీ హోటల్ ముందు ఆగింది. ఇద్దరం లోపలికి ప్రవేశించాము.

"లేఖా: నాగురించి నీ అభిప్రాయమేమిటి?"

"ఏం, వినోద్ అలా ప్రశ్నిస్తున్నావేమిటి?"

"ఏమీలేదు తెలుసుకుందామని అడుగుతున్నాను..."

సులేఖ నవ్వింది.

"నవ్వడం కాదు. నేను మనస్పూర్తిగానే అడుగుతున్నాను."

"నీవా, ఉహు. చెప్పవా...చెప్పవాడివి..."

అంటూ రెప్పలలార్చింది.

"లేదు లేఖా, నేనొక విషయాన్ని నీతో చెప్పదలచాను. మరి నీ మనసులో నేను ఏ స్థానంలోవున్నానో తెలుసుకోకుండా ఆ విషయాన్ని చెబితే ఇక నీ దగ్గర నా విలువ ఇదే పోతుంది. అందరిలా నేను కూడా మిగిలిపోతాను..." (సశేషం)

ఏజెంట్లు కావలెను

క్యాలెండర్లు. అర్థర్లు బుకు చేయుటకు అనుభవంగల ఏజెంట్లు కావలెను. ఆకర్షణీయమైన కమీషను, వ్రాయండి

Ajanta Art Calendar Mfg. Co;
P. B. 255, MADRAS-1.

1965 సంవత్సర నూతన
ప్రసాద్
(బ్రాండ్)
గోల్డ్ ఫ్లాక్స్
పర్సనల్ సాఫ్
బాల్ బేరింగుతో
కలుపుకొన్నది
PRASAD (DIS